




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 17 మే 2025

పేజీలు 8


# స్మార్ట్ సిటీ ఏమైనట్లు ?


- సుదీర్ఘకాలం తర్వాత వస్తున్న బాబు పై ప్రజల ఆశలు
- నగరాన్ని పీడిస్తున్న సమస్యలు
- మురుగుకాలువలుగా మారిన నదులు, కెసి కెనాల్
- ఇబ్బంది పెడుతున్న ట్రాఫిక్ సమస్య
- సమస్యల పరిష్కారానికి మంత్రి భరత్ ప్రాధాన్యత ఇస్తున్నా వేధిస్తున్న నిధుల కొరత
- నేడు కర్నూలులో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి నేడు కర్నూలు నగరంలో పర్యటించబోతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెదేపా అధికారంలోకి వచ్చిన తొలి ఏడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కర్నూలులో అధికారికంగా నిర్వహించి ఆ కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. ఆ సమయంలో ఇచ్చిన హామీల్లో కర్నూలును స్మార్ట్ సిటీగా మార్చేస్తామని చేసిన ప్రకటన పదేళ్ల తర్వాత కూడా అమలు కాలేదు. రాయలసీమలోనే అతి పెద్ద నగరమైన కర్నూలు నగరం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. 6లక్షలకు పైగా జనాభా ఉన్న నగరంలో సమస్యలు తిష్ట వేశాయనడం అక్షరసత్యం. ప్రతి ఏటా వేసవిలో మంచినీటి సమస్య భయపెడుతోంది. కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో రోజు విడిచి రోజు నీటి సరఫరా అవుతున్న శివారు కాలనీలు లెక్కలేనన్ని ఉన్నాయి. దాదాపు 20 సంవత్సరాల క్రితం కర్నూలు నగరపాలక సంస్థలో విలీనమైన కల్లూరు కాలనీల్లో, ఆ తర్వాత విలీమైన అనేక గ్రామాల్లో కూడా మంచినీటి సమస్యకు పరిష్కారం చూపించలేక కెఎంసి చతికిలపడిపోతోంది. అతి తక్కువ నీటి సామర్థ్యంతో నిర్మించిన సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ పెరిగిన జనాభాకు ఎంత మాత్రం సరిపోవడం లేదు. ప్రత్యామ్నాయంగా హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని కర్నూలు నగరానికి తరలించే ప్రతిపాదనలు అటకెక్కాయి. ఇప్పటికీ సుంకేసుల బ్యారేజీపైనా కర్నూలు నగరం మంచినీటి కోసం ఆధారపడుతోంది. సుంకేసుల బ్యారేజే కర్నూలుకు స్టోరేజ్ ట్యాంక్‌గా ఉపయోగించుకుంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

మిగతా 2లో

# నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాక

- తొలిసారి కర్నూలు నగరంలో పర్యటించనున్న సిఎం
- రైతు బజారు సందర్శన, పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర పార్కుకు శంకుస్థాపన
- ప్రజా వేదికలో నగర ప్రజలు, పార్టీ కార్యకర్తలతో ముఖాముఖీ
- పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టిన అధికార యంత్రాంగం



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు శనివారం కర్నూలు నగరంలో పర్యటించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా కర్నూలు నగరంలో సిఎం చంద్రబాబు పర్యటించనున్నారు. స్వచ్చాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో ముఖాముఖీ నిర్వహించనున్నారు. అలాగే ఎస్ఏఎస్ఏ పార్కుకు శంకుస్థాపన, ప్రజా వేదిక ద్వారా నగర ప్రజలతో సమావేశం అనంతరం పాణ్యం నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి

2లో






# కుటుంబ సభ్యుల సహకారంతోనే సేవా కార్యక్రమాలు

- నూతన వధూవరులకు చెక్‌లు పంపిణీ చేసిన టి.జి. వెంకటేష్
- 75 జంటలకు ఆర్థిక సహాయం చేసిన టిజి కుటుంబం



మాట్లాడుతున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కుటుంబ సభ్యుల సహకారం తోనే తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నానని మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్ చె ప్పారు. సేవా కార్యక్రమాలతో రాజకీయ లబ్ధి కోరుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రాక ముందు నుంచి కూడా తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నానని ఆయన గుర్తు చేశారు. శుక్రవారం తన జన్మదినం సందర్భంగా నూతనంగా వివాహం చేసుకున్న 75 జంటలకు ఆయన ఆర్థిక సహాయం అందించారు. ముందుగా ప్రకటించిన మేరకు వధూవరు లకు పట్టువస్త్రాలు, తాళిబొట్టు, మెట్టెలు అందించిన టిజి కుటుంబం శుక్రవారం ఆయా జంటలకు ఒక్కో జంటకు

మిగతా 2లో

# తిరంగాయాత్ర విజయవంతం





2లో

ర్యాలీలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్, నాయకులు, ప్రజలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పాకిస్తాన్ ఉగ్రమూకలపై బారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో, త్రివిధ దళాల సైనికులు విరోచితంగా పోరాడి సాహసోపేతమైన యుద్దానికి మద్దతుగా (ఎన్‌డిఏ పక్షాలు)భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు జాతీయ జెండాను చేత పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద మాజీ ఎంపి టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్, టిడిపి మాజీ మంత్రి కెఈ ప్రభాకర్‌లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు సైనికులకు మద్దతుగా నిలవాలని, మన సైనికులు చేసే వీరోచిత పోరాటానికిదేశప్రజలు ఎల్లప్పుడు అండగా ఉంటారన్నారు. యుద్ధం సమయంలో ప్రాణాలు వదిలిన వీర జవాన్లకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.

# కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

2లో



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న పౌర విమానయాల శాఖ కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్‌సి విక్రాంత్ పాటిల్, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు

# ఏసీబీ దాడులు

**పట్టుబడిన ఏడిఈ రవికాంత చౌదరి, బిల్ ఆపరేటర్ ప్రతాప్**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న కంబలూరు మెట్ట దగ్గర ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బిల్లు ఆపరేటర్ ప్రతాప్ పట్టుపడ్డారు. ఏసీబీ డిఎస్పి సోమన్న వివరాల మేరకు చిన్న కంబలూరు గ్రామానికి చెందిన రామా కృష్ణాచారి, లింగమూర్తి అనే రైతులు గత సంవత్సర క్రితం తమకున్న2.50 ఎకరాల భూమిలో విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసుకోవడానికి విద్యుత్ ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆ దరఖాస్తును పరిశీలించిన అధికారులు సంబంధిత రైతులకు ట్రాన్స్ ఫార్మర్

# నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాక

(మొదటిపేజి తరువాయి..)

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టారు. సిఎం పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్, జెసి డాక్టర్ బి నవ్య తదితరులు పర్యవేక్షించారు.

**సిఎం పర్యటన సాగుతుందిలా :-** కర్నూలు నగరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన శనివారం జరుగుతుంది. ఆయన పర్యటన వివరాలను జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా వివరించారు. ఉదయం 10.15ని॥లకు ఉండవల్లిలోని ఆయన నివాసం నుండి బయలుదేరి 10.45ని॥లకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుండి ప్రత్యేక విమానం ద్వారా 11.25ని॥లకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అనంతరం సిఎంకు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం స్వాగతం పలుకుతారు. ఆ తర్వాత కర్నూలు ఎయిర్‌పోర్టు నుండి రోడ్డు మార్గంలో నగరంలోని సి క్యాంపులోని రైతుబజార్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో ముఖాముఖీ మాట్లాడుతారు. 12.35ని॥లకు నంద్యాల రోడ్డులోని కేంద్రీయ విద్యాలయం వద్ద ధనలక్ష్మి నగర్‌లో ఏర్పాటు చేయనున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర పార్కు శంకు స్థాపన చేస్తారు. అనంతరం ప్రజా వేదికకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1గంట నుండి 2గంటల వరకు భోజన విరామం. ఆ తర్వాత 2గంటల నుండి 3.30గంటల వరకు కర్నూలు నగర ప్రజలతో ముఖాముఖీలో పాల్గొంటారు. సాయంత్రం 3.30గంటల నుండి 5గంటల వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. తదనంతరం తిరిగి కర్నూలు ఎయిర్‌పోర్టుకు చేరుకుని తిరుగు ప్రయాణమవుతారు.

**అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి :-** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కర్నూలు నగర పర్యటన నేపథ్యంలో నగరంలో అధికార యంత్రాంగం పకడ్బందీగా చేపట్టారు. ప్రజా వేదిక, సి క్యాంపు రైతు బజార్, ఎస్‌ఎఎస్‌ఏ పార్కు భూమిపూజ కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జెసి బి నవ్య తదితరులు కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక వద్ద పిజిఆర్‌ఎస్‌కు సంబంధించి ప్రజల నుండి అర్జీలు తీసుకునేందుకు కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్టేజి, స్టాల్స్ ఏర్పాట్లు, కాన్వాయ్, విఐపి పార్కును పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఎస్‌ఏ ఎస్‌ఏ పార్కు ఏర్పాట్లను పరిశీలించి పరిసర ప్రాంతాల్లో కిందికి ఉన్న విద్యుత్ వైర్లను 20అడుగుల పైకి లేపాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సి క్యాంపు రైతు బజార్‌లో దుకాణాలన్నీ తెరిచి ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారి వెంట ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల సహకారంతోనే సేవా కార్యక్రమాలు

(మొదటిపేజి తరువాయి..)



నూతన వధూవరులకు చెక్కును అందిస్తున్న మంత్రి టీజీ భరత్

80వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని చెక్‌ల రూపంలో అందించారు. కార్యక్రమంలో టి.జి వెంకటేష్‌తో పాటు ఆయన సతీమణి రాజ్యలక్ష్మి, కుమారుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టి.జి.భరత్, ఆయన సతీమణి శిల్పా భరత్, కుటుంబ సభ్యులు సునీల్, కృష్ణజోష్ణ, రవిరాజ్, మౌర్య తదితరులు ఉన్నారు. తన జన్మదినం సందర్భంగా పెళ్లి చేసుకున్న జంటలను ఆశీర్వదించి అభినందించిన ఆయన జీవితాంతం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని ఆశీర్వదించారు. పెళ్లి చేసుకుని కొత్త జీవితం ప్రారంభిస్తున్న వారు ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా ఆరోగ్యంగా ఉంటూ సంసారాన్ని చక్కదిద్దుకోవాలని చెప్పారు. స్థానికంగా ఉంటూ ఇక్కడి ప్రాంత ప్రజల అభివృద్ధికి తమ వంతగా సహకారం అందించాలన్నది తన కుటుంబ లక్ష్యమని ఆయన వివరించారు. కుమారుడు టి.జి.భరత్ కూడా ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చారని, పరిశ్రమల శాఖ మంత్రిగా కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. పరిశ్రమలు రాకుండా కొంత మంది అడ్డుపడుతున్నారని, అటువంటి వారికి దూరంగా ఉండాలని, పరిశ్రమల వస్తేనే ఉద్యోగాలు వస్తాయని గుర్తుంచుకోవాలని ఆయన చెప్పారు.


# రేకుల గుడిసె పై కూలిన ఇంటి గోడ..!

- ఎమ్మిగనూరులో ఉరుములు మెరుపులతో భారీ వర్షం..
- ఇంట్లో నిద్రిస్తున్న వారిపై పడ్డ ఇటుకలు
- ఇద్దరి చిన్నారుల పరిస్థితి విషమం, ఇద్దరికీ గాయాలు, ఆసుపత్రికి తరలింపు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరులో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం శుక్రవారం రాత్రి 8 గంటలకు కురవడంతో విషాదం చోటుచేసుకుంది. స్థానిక యం.ఎస్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న మూడు అంతస్తుల భవనం పై ఉన్న ఇటుకల గోడ కూలి, పక్కనే ఉన్న రేకుల గుడిసెపై ఒక్కసారిగ కూలిపోయింది. దీంతో ఇంట్లో నిద్రిస్తున్న 12 మందిపై ఇటుకలు పడ్డాయి. ఇంట్లో నిద్రిస్తున్న ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలుగా మరో ఇద్దరు పెద్దలకు గాయాలయ్యాయి,వీరికి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించరు. ఇందులో చిన్నారి లక్కీ(7) పరిస్థితి విషమంగా ఉంది. దీంతో ఆ కుటుంబం మొత్తం శోక సంద్రంలో మునిగిపోయారు. లిఖిత, రుచిత, శ్రీరాములు,శివ శంకర్, గోవర్ధన్, ఉదయ్, శశి, ఉరుకుందమ్మా, లక్ష్మి పృద్విలకు గాయలు అయినట్లు తెలిసింది.







# స్మార్ట్ సిటీ ఏమైనట్లు?

(మొదటిపేజి తరువాయి..)

అలాగే రాష్ట్రంలో ఏ నగరంలోనూ లేని విధంగా కర్నూలు నగరంలో మూడు నదులు ప్రవహిస్తున్నాయి. తుంగభద్ర, హంద్రీనదితో పాటు కెసి కెనాల్ కూడా కర్నూలు నగరంలో ప్రవహిస్తోంది. వీటన్నింటిని పూర్తిగా కలుషితం చేసేస్తున్నారు. మురుగునీరంతా ఆయా నదులు, కెనాల్ లోకి మళ్లించేస్తున్నారు. వీటిల్లో నీటి సరఫరా ఆగిపోయినప్పుడు అసలు పరిస్థితి బయటపడుతోంది. నదులు మురుగుకాలువలుగా మారిపోయి భయంకరమైన దుర్వాసన వెదజల్లుతున్నాయి. అంతే కాకుండా కర్నూలు నగరంలో నదీ పరివాహక ప్రాంతం ఆక్రమణలకు గురవుతోంది. ఏకంగా నదిలోనే ఇళ్లు కడుతున్నా ఇరిగేషన్ అధికారులు కానీ, కెఎంసి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఈ విషయంలో కర్నూలు నగరపాలక సంస్థ పూర్తిగా విఫలమైందనడంలో ఎలాంటి సందేహం లేదు. కోట్లాది రూపాయల పన్నులు వసూలు చేస్తున్న కెఎంసి అవినీతికి కేరాఫ్‌గా మారిపోయింది. ఇక ట్రాఫిక్ సమస్య కర్నూలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బళ్లారి చౌరస్తా, కలెక్టరేట్ లాంటి కీలకమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ ఇబ్బందులను కూడా అధికారులు పరిష్కరించలేకపోతున్నారు. రహదారుల విస్తరణ జరగాల్సిన అవసరాన్ని జిల్లా ఉన్నతాధికారులు కూడా గుర్తించలేకపోతున్నారు. దీంతో కర్నూలు నగరంలోని రహదారులు ట్రాఫిక్‌తో పద్మవ్యూహాన్ని తలపిస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులుండే కలెక్టరేట్ ముందే దారుణ పరిస్థితులున్నా ఆ సమస్యకు పరిష్కారం చూపించే పరిస్థితిలో అధికారులు లేకపోవడం గమనార్హం. ప్రజల సమస్యలు అధికారులకు పట్టడం లేదన్నది ట్రాఫిక్ సమస్య స్పష్టం చేస్తోంది. కిలోమీటర్ ప్రయాణించాలంటే కనీసం అరగంట నుండి గంట పడుతోందంటే ట్రాఫిక్ ఎంత అస్తవ్యస్తంగా ఉందన్నది స్పష్టమవుతుంది. కర్నూలు నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి టి.జి.భరత్ సమస్యల పరిష్కారానికి అధికారులతో నిత్యం సమీక్షలు చేస్తున్నా నిధుల కొరత కూడా అడ్డంకిగా మారుతోంది. సుదీర్ఘకాలం తర్వాత కర్నూలు నగరంలో పర్యటించబోతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నగరాభివృద్ధికి ఎలాంటి హామీలు ఇస్తారోనని ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. మరి ఆయన ఎలాంటి వరాలు ఇస్తారో చూడాలి. స్మార్ట్ సిటీ మాట మరోసారి ఆయన నోట వస్తుందో లేదో చూడాలి.

# కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

(మొదటిపేజి తరువాయి..)

కేంద్ర మంత్రికి ఘన స్వాగతం చరితరెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, తహశీల్దార్ విద్యాసాగర్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్‌లు పుష్పగుచ్ఛాలు అందచేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శాలువా కప్పి జ్ఞాపికను అందచేశారు.

# ఏసీబీ దాడులు

(మొదటిపేజి తరువాయి..)

నాలుగు విద్యుత్ స్తంభాల మంజూరు కోసం దరఖాస్తుల పరిశీలించి రైతులకు మంజూరు చేయాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. దీంతో రైతులు ఏడిఈ రవికాంత చౌదరిని కలిసి తమకు తొందరగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ స్తంభాలు మంజూరు చేయాలని కోరారు అన్నారు. దీంతో ఆయన మంజూరు చేయాలంటే రూ 40 వేలు ఇవ్వాలని రైతుల దగ్గర డిమాండ్ చేశారన్నారు. దీంతో రైతులు అంతా ఇవ్వలేమని రూ20 వేలు ఇస్తామని చెప్పడంతో ఆయన ఒప్పుకోలేదని రూ30 వేలు ఇస్తేనే ట్రాన్స్ఫార్మర్ స్తంభాలు ఇస్తామని చెప్పడంతో రైతులు ఎడి ఈ దగ్గర ఒప్పందం కుదుర్చుకొని కర్నూల్ లోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో అధికారుల కు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో వారికి రూ 30 వేల రూపాయలు రంగు పూసిన నోట్లను ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని తీసుకొని రైతులు ఏడిఈ రవికాంత చౌదరికి ఇవ్వాలని ఫోన్ చేయగా ఆయన చిన్న కంబ లూరు గ్రామంలో పనిచేస్తున్న బిల్ ఆపరేటర్ ప్రతాప్ రూ 30000 ఇవ్వాలని చెప్పడంతో అతనికి ఈ మొత్తాన్ని ఇచ్చారన్నారు. వెంటనే దాడి చేసి అతని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టామన్నారు. అలాగే ఏడీ ఈ రవికాంత చౌదరిని కూడా అదుపు లోకి తీసుకొని విచారణ చేపట్టామన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి సోమన్న తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ,సీఐ కృష్ణయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తిరంగాయాత్ర విజయవంతం

(మొదటిపేజి తరువాయి..)

ఈ ర్యాలీలో వందేమాతరం, భారత్‌మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు,టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, మాజీ ఎంపి సంజీవ్ కుమార్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు నాగేశ్వరరావు యాదవ్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కౌతాళం రామకృష్ణ, పోలంకి రామస్వామి, కాశీవ్శినాథ్, కపిలేశ్వరయ్య, బివి సుబ్బారెడ్డి, గీతామాధురి, డాక్టర్ నాగేంద్ర, సాయిప్రదీప్, యోగానంద్ చౌదరి, సూర్యప్రకాష్, మాజీ కార్పొరేటర్ సారాయి రంగస్వామి, సందడి సుధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర వికాసం గురించి వేసవిలో శిక్షణ : డిసిపిఓ స్వప్న



బాలికలపై శిక్షణా కార్యక్రమం గురించి వివరిస్తున్న దృశ్యం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మిడుతూరులో అంగన్వాడి సెంటర్ 2 వేసవి లోకిశోర వికాసం గురించి అవగాహన కల్పస్తామని తల్లిదండ్రులు సహకరించాలని నంద్యాల జిల్లా ఐసిడిఎస్ డి సి పి ఓ స్వప్న తెలిపారు ఆమె మాట్లాడాతు మిడుతూరు పరిధిలో అంగన్వాడి సెంటర్ 2పరిధిలో 11 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాల వరకు గల బాలికలకు వేసవిలో వికాసం గురించి శిక్షణ ఇచ్చుటకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వారిలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, మనో నిబ్బరం, సొంతంగా అభిప్రాయాలను పెంపొందించుటకు వారిలో జీవ నైపుణ్యాలను పెంపొందింప చేయుటకు 12 విధాలుగా అవగాహన ఇస్తామన్నారు. 2వ తేదీ నుంచిజూన్- 10 వరకు జరుగుతాయన్నారు. ఈ శిక్షణను ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ బాలికలకు శిక్షణ ఇస్తారన్నారు. ఇందులో మహిళా సంక్షేమ కార్యదర్శి (మహిళా పోలీస్) కన్వీనర్ గా ఉండి అంగన్వాడీ టీచర్, సచివాలయ ఏఎన్ఎం,ఆశ కార్యకర్త, సి.ఆర్పి లు బాలికలకు అవగాహన కల్పిస్తారన్నారు. స్కూలుకు వెళుతున్న వారంతా ఒక గ్రూపు, చదువు మధ్యలో మానేసిన వారు, అసలు స్కూల్ కి వెళ్ళని వారిని వేరొక గ్రూపుగా ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తామన్నారు బాలికలు తన గురించి చెప్పి ఇతరుల గురించి తెలుసుకోవడం వంటి పరిచయ కార్యక్రమం ఉంటుందన్నారు శారీరక పరిశుభ్రత, రుతుక్రమ శుభ్రత శరీర బాధలను ఎదుర్కొనే విధానం గురించి చెబుతారన్నారు ఆరోగ్యము, బాల్య వివాహాలు సాధకబాధకాలు దాని యొక్క తీవ్ర పరిణామాలు. వివరిస్తారన్నారుజిబాలల హక్కులు, రక్షణ పొందు విధానం సురక్షిత, అసురక్షిత స్పర్శలు గురించి అవగాహన కల్పిస్తారన్నారు రక్తహీనత ఐరన్ లోపం పరిష్కార మార్గాలు జాగ్రత్తలు తెలుపుతారన్నారు లింగ సమానత్వం లింగ వివక్షత పరిణామాలు గురించి వివరిస్తారన్నారు చదువు ఉద్యోగం వృత్తి గైడెన్స్ నైపుణ్యాలు ఏం చదివితే ఎటువంటి ఉద్యోగం చేయవచ్చు మరియు ఓపెన్. మరియు ఓపెన్ స్కూలింగ్ ఆన్లైన్ మోసాలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏం చేయాలి ఏం చేయకూడదు సైబర్ నేరాలు అవలంబించవలసినటువంటి పద్ధతులు నేర్పిస్తారు అన్నార ఫైనాన్స్ మేనేజ్మెంట్ బ్యాంక్ అకౌంటింగ్ సేవింగ్స్, అప్పులు పై అవగాహన కల్పిస్తారు అన్నారు గ్రూప్ లీడర్గా ఎదిగే క్రమం నైపుణ్యాలను పెంచుకోవడం స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవటం గురించి శిక్షణ ఇస్తారన్నారుశారీరక ఎక్సర్సైజులు యోగ మానసిక ప్రశాంతత యోచన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు అనంతరం అంగన్వాడి సెంటర్లో రికార్డులను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ టీచర్ శారద,మంగమ్మ, రాధిక మహిళా పోలీస్ కుర్షిదా భాను ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడి సిబ్బంది గౌతమి తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వైపరీత్యాలతో ఇబ్బందులు జరిగితే స్పందించాలి



**చాగలమర్రి మేజర్ న్యూస్ :** ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏవైనా ఇబ్బందులు జరుగుతే మండల అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఎంపీపీ వీరభద్రుడు అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల యుద్ధంలో మరణించిన మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభ సభ్యులందరూ మౌనం పాటించి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ సమావేశ నిర్వహించాలని మండల అధ్యక్షుడు ఎంపీపీ వీరభద్రుని కోరారు. మండల అధికారులందరూ తమ తమ నివేదికలను, అభివృద్ధి చేసిన పనులను సర్వసభ్య సమావేశంలో వివరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. వాతావరణ వల్ల సంభవించే ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రమాదాలు, గాలివాన పిడుగులు సంభవిస్తున్నాయని, మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో కడప జిల్లా, పులివెందుల తాలూకా, తొండూరు మండలం కొరవాని పల్లె గ్రామానికి చెందిన బొబ్బరి చంద్రశేఖర్ పిడుగుపాటుతో మరణిస్తే రెవెన్యూ కార్యాలయ, అధికారులు కానీ సిబ్బంది కానీ స్పందించకపోవడం ఏమిటని తాసిల్దార్ రవికుమార్ నిలదీశారు. ఎక్కడ నుంచో జీవనోపాధి కోసంవచ్చి ఇక్కడ పకృతి వైపరీత్యం పిడుగుపాటుకు మరణిస్తే సహాయక చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. వెంటనే వైపరీత్యాల వల్ల ప్రమాదం జరిగితే సహాయక చర్యలతో పాటు ప్రభుత్వం వల్ల వచ్చే ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. తాసిల్దార్ తాసిల్దార్ రవికుమార్ స్పందిస్తూ ప్రకృతి వైపరీత్యాలు జరిగి ప్రమాదం సంభవించి మనుషులు చనిపోతే ఎఫ్ ఐ ఆర్ అయిన వెంటనే ప్రభుత్వం నుండి నాలుగు లక్షల రూపాయలు సహాయం అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులకు కాసులు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తలపెట్టిన పల్లె పండుగ ఆధ్వర్యంలో 49 వర్కులు మంజూరయ్యాయని ఇప్పటికే 7 వర్కులు పూర్తి చేశామన్నారు, సబ్ ప్లాన్ కింద పెద్ద భోదనం, మద్దూర్ గ్రామాలలో సిసి రోడ్లు తోపాటు డ్రైనేజీ పనులకు నిధులు మంజూరయ్యాయి అన్నారు. వేసవిలో ఆత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించడం జరుగుతుందన్నారు. వేసవిలో పశువుల దాహార్తి తీర్చుకునేందుకు నీటితొట్టను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ సద్వి వినియోగం చేసుకొని ప్రభుత్వ రాయితీని పొందాలన్నారు. వివిధ శాఖలు తమ చదివించి వినిపించడం జరిగిందన్నారు. వేసవికాలంలో ఉద్భవించే పకృతి వైపరీ త్యాల పట్ల గాలివాన బీభత్సవాలు లో ఇబ్బందులు పడకుండా తగు జా గ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం ప్రతి సభ్యులు అధికారులు సహకరించాలని పిలుపునిచ్చారు. మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా పాటుపడాలని తీర్మానించారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు పిట్టి ఆశీర్వదమ్మ, ఎంపిటిసిలు లక్ష్మిరెడ్డి, ఫయాజ్ వెంకటలక్ష్మి, బేబమ్మ, సర్పంచులు రేనాటి బాలేశ్వర్ రెడ్డి, బంగారు షరీఫ్, రామిశెట్టి గోవిందయ్య, వెంకటసుబ్బారెడ్డి, అధికారులు పశువైద్యాధికారి, సాయిబాబా తాహిర్ హుస్సేన్, రంగా నేతాజీ, రమణయ్య, కొండారెడ్డి, జగ్గయ్య, ఓబులేసు గ్రామ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు ఇవ్వాలి

**కర్నూలు నగరం, మేజర్న్యూస్ :** ఈ నెల 17న జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కరువు పీడిత ప్రాం తమైన కర్నూలు జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి అవస రమైన నిధులు ఇవ్వాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి కరువును శాశ్వతంగా పారద్రోలాలన్నారు. వేదావతి, ఆర్డిఎస్, మేలిగనూరు వరద కాలువ, గుండ్రేవుల రిజ ర్వా యర్, హంద్రీనీవా విస్తరణ పనులు చేయడం, కాలువలు ఏర్పాటు చేయడం, 106చెరువులను నింపడం వలన జిల్లా సస్యశ్యామలం అయ్యే అవ కాశం ఉందన్నారు. కావున సిఎం చంద్రబాబు వీటిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల దగ్గర పొగాకు పంటను పూర్తిగా కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అలాగే జిల్లాలో నకిలీ విత్తనాలు విస్తృతంగా ప్రవేశిస్తున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రత్యేకమైన బృందాలు పర్యవేక్షణ చేసి అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కేంద్ర మంత్రి

**కర్నూలు, మేజర్న్యూస్ :** నగరంలో జీఆర్సి ఫంక్షన్ హాల్లో జరిగిన కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్న కుమార్తె వివాహ వేడుకల్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళ్యాణదుర్గం ఎంఎల్ఏ సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు ఎంపి నాగరాజుతో కలిసి అనంతపురం బయలుదేరి వెళ్లారు. అంతకుముందు ఓర్వకల్లు ఎయిర్పోర్టు వద్ద కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును ఎంపి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 18వ తేదీన కళారాధన సర్వసభ్య సమావేశం

**కళాకారులు, కళాభిమానులు అందరికీ సభ్యత్వ ఆహ్వానం**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో నిర్వహించబ డుతుందని కళారాదన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ,కార్యనిర్వాహక కార్యదర్శులు ఎస్.ఆర్ ఎస్.ప్రసాద్, రవి ప్రకాష్, శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కళారాధనలో కొత్తగా చేరదలిచిన కళాకారులు,కళాభిమానులు ఈ సమావేశంలో సభ్యత్వం తీసుకునే అవకాశం ఉంటుందని,సభ్యత్వం తీసుకోవాడానికి రుసుము లేదన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో కళారాధన రానున్న రెండు సంవత్సరాల కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కళారాధన స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల నుండి వచ్చే సంవత్సరం ఏప్రిల్ వరకు సంవత్సరం పాటు రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ప్రతి ఏటా నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలు కళా సాధన, ఆగస్టులో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే మాతృభూమికి కళార్చన కార్యక్రమాలతో పాటు రాష్ట్రస్థాయి లో నాటకోత్సవాలు, చిత్రలేఖన చిత్రకళ ప్రదర్శనలు, శాస్త్రీయ సంగీత నృత్య ఉత్సవాలు, కవి సమ్మేళనం అష్టావధానం భువన విజయం వంటి సాహితీ కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహించడానికి ఈ సర్వసభ్య సమావేశంలో ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు.
కళారాధన సభ్యులు, కళాకారులు, కళాభిమానులు ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు..

## స్వచ్ఛఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర నిర్వహణపై సమీక్షా.!



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛఆంధ్ర... స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు,జిల్లా అధికారుల సూచన మేరకు మండల ఎంపీడీఓ రాణెమ్మ మండలంలో నేడు (శనివారం) స్వచ్ఛఆంధ్ర.. స్వర్ణఆంధ్ర కార్యక్రమం ద్వారా చేయవలసిన అంశాలపై సచివాలయ పంచాయతీ సెక్రటరీలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి,ఎఎస్ఓ. శ్రీనివాసులు,సచివాలయ పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా ఫుట్బాల్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న రాజశేఖర్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** కర్నూలు జిల్లాకు చెందిన ఎం రేణుక, బి భువనేశ్వరిలు జాతీయ స్థాయి ఖేలో ఇండియా బీచ్ ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19నుండి 24వ తేదీ వరకు గుజరాత్ నగరంలో జరగబోయే ఖేలో ఇండియా పోటీల్లో పాల్గొంటారు. ఈ మేరకు శుక్రవారం కర్నూలు జిల్లా ఫుట్బాల్ ప్రెసిడెంట్ ముప్పా రాజశేఖర్ క్రీడాకారులను అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా చక్కటి ప్రతిభను కనబరిచి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా వైస్ సెక్రటరీ శ్రీనివాసులు, డి వేణోగోపాల్, పాల్, విజయ్కుమార్, శ్రీధర్, కోచ్ బ్రహ్మకుమార్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం | 17 మే 2025

# సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చేది ఎప్పుడు ?

- కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదు
- ప్రజలకు ఇచ్చిన హామీలు మరచిన ప్రభుత్వం
- నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడు నెరవేరుస్తారని నంద్యాల డి సి సి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్ ప్రశ్నించారు. శుక్రవారం పాణ్యం నియోజకవర్గ నంద్యాల చెక్పోస్ట్ సమీపంలో దామోదరం సంజీవయ్య భవనంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చేది ఎప్పుడు చంద్రబాబు అని లక్ష్మీ నరసింహ ప్రశ్నించారు. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాకు రానున్న సందర్భంగా లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు సూపర్ సిక్స్ పథకాలు నేటికీ అమలు చేయకపోవడం తెలుగుదేశం ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం ఈ నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మేల్కొలపడం కోసం వారు ఇచ్చిన హామీలను నెరవేర్చలని లేఖ ఇవ్వనున్నారని తెలియజేసారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీ మేరకు ప్రతి నెలా మొదటి తేదీన ఇంటివద్దనే లబ్దిదారులకు సామాజిక ఫించన్లు పంపిణీ చేయడం హర్షణీయం. కానీ మిగతా హామీలు అటక ఎక్కించారన్నారు. బిసి,యస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్ ఇస్తామని మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని,ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు.యువ గళం క్రింద నిరుద్యోగ యువతకు నెలకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఇప్పటివరకు అమలు కాలేదన్నారు.77 జీవో రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలచేస్తామన్నారని,తాము అధికారంలోకి వచ్చిన వెంటనే77 జీవో రద్దు చేస్తామ ని హామీ ఇచ్చారాని ఇప్పటి వరకు రద్దు చేయలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 450 కి పైగా బీసీ ఎస్సి ఎస్టి మైనారిటీ కాలేజ్ హాస్టల్ విద్యార్థుల వసతి గృహాలు సొంత భవనాలు లేవని, వెంటనే భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూన్నామన్నారు..రాష్ట్రములో మరియు ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు విబిన్నా ప్రతిభ వంతులకు బ్యాక్ లాక్ ఉద్యోగాల ఊసే లేదన్నారు. తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ15,000లు ఇస్తామన్నామని హామీ ఇచ్చారాని, ఇంతవరకు ఆ హామీని నెరవేర్చలేదన్నారు.అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతుకు ఏటా రు 20,000 లు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారని,ఈ హామీని కూడా నెరవేర్చలేదన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామిని కూడా నెరవేర్చలేదన్నారు కాలేదు.పైనా పేర్కొన్న హామీలను వీలైనంత త్వరగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ సిఎం నారా చంద్ర బాబు నాయుడు ను డిమాండ్ చేస్తోందన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు బాలస్వామి,ఉపాధ్యక్షులు మిద్దెల నాగలింగం, ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్,ఉపాధ్యక్షులు ఉస్మాన్ భాష ,ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, ప్రధాన కార్యదర్శి మరియు ఆర్గనైజేషన్ వడ్డే రాజశేఖర్ ,సుంకన్న గౌడ్,అబ్దుల్ ముజీబ్,ఆర్ గోపీనాథ్ రావు బోయ రమణ , బి హుస్సేన్ భాష , రహ్మాన్ భాష , కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్ , కురువ రవి కుమార్ ,మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్య వేదికకు ఫిర్యాదుల వెల్లువ..!

- బాధితుల నుంచి 24 ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజా వేదికకు హాజరైన ఎమ్మెల్యే గిత్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**పగిడ్యాల మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పగిడ్యాల లోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ సమస్యలపై బాధితుల నుంచి 24 ఫిర్యాదులు ప్రభుత్వ శాఖల అధికారులు ,ఎమ్మెల్యే స్వీకరించారు. ముందుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు ఎంపీడీవో సుమిత్రమ్మ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో ఎమ్మెల్యే స్వయంగా ఒకవైపు ప్రజల సమస్యలు వింటూ మరోవైపు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకోవడంతో పాటు పూర్తి చేయాలని అధికారులకు. సూచించారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కోటేశ్వరి, పంచాయతీరాజ్ డీఈ ధనిబాబు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో చికెన్ స్కాం నడుస్తోంది : భూమా కిషోర్ రెడ్డి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డలో చికెన్ స్కాం దందా నడుస్తోందని తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో చికెన్ దందా కొనసాగుతోందని, చికెన్ వ్యాపారులను ఎమ్మెల్యే అనుచరులు బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాము ఎక్కడ కొనుగోలు చేయాలంటే అక్కడ చికెన్ వ్యాపారస్తులు కోళ్లు కొనుగోలు చేయాలనిఎమ్మెల్యే అనుచరులు బెదిరిస్తున్నా రని ఆయన ఆరోపించారు. చికెన్ కేజీకి 35 రూపాయలు తమకు కమిషన్ ఇవ్వాలని వారు బెదిరిస్తున్నారన్నారు. ప్రతి దానికి ప్రూఫ్ ఉండాలని ఎమ్మెల్యే అంటుందని ఇంతకంటే ఓపెన్ ప్రూఫ్ ఎక్కడ ఉంటుందన్నారు. ఉద్యోగస్తులు అవినీతి దందాకు సహకరిస్తున్నారని ఆయన విమర్శించారు. మీడియాలో కోడైకుస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లకు తాను సూటిగా అడుగుతున్నానని దందాలు చేసుకోవడానికి మీ కూటమికి ఓటు వేసిందని ఆయన ప్రశ్నించారు. స్వచ్ఛభారత్ అంటూ కర్నూలు జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగాతన పార్టీ లోని అవినీతి క్లీన్ చేసుకోవాలన్నారు. ఆళ్లగడ్డలో టిడిపి పతనం కోడితోనే ప్రారంభమవుతుందన్నారు.

## క్యాంటీన్‌ను తమకు అప్పగించాలని కోరిన ఏపి జిడిఏ

- నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటాం ప్రిన్సిపల్ నరసమ్మ



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు మెడికల్ కాలేజీ క్యాంటీన్ వ్యవహారంపై శుక్రవారం కాలేజీలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్యాంటీన్ లీజు ఐదేళ్లు దాటి చాలాకాలం అయిపోయిందని కావున క్యాంటీన్ను తమకు అప్పగించాలన ఏపి జీడిఏ నాయకులు ప్రిన్సిపల్‌ని కోరారు. వివిధ విబాగాల అధిపతులు మాట్లాడుతూ కాలేజీ క్యాంటీన్ అందరికీ అవసరమైనదని ఇప్పటికే ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఈ వివాదాన్ని త్వరగా ముగిస్తే మంచిదని కోరారు. ఈ విషయమై ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ క్యాంటీన్ వ్యవహారం ఏపి జీడిఎకు క్యాంటీన్ నిర్వాహకులకు మద్య జరిగిన ఒప్పందం అని కావున ఆ ఒప్పందం పూర్తి వివరాల కాపీలు అందచేయాలని సమస్యల విషయంలో ప్పటికే కోర్టు పరిధికి వెళ్లినందున పాత, కొత్త సభ్యులందరు కలిసి కూర్చుని మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకుంటే మంచిదని ఆమె పేర్కొన్నారు. సభ్యులందరు కోరిన విధంగా క్యాంటీన్ త్వరగా ఓపెన్ చేసేందుకు స్టాఫ్ కౌన్సిల్ సభ్యుల కోరిక మేరకు అన్ని వివరాలతో జిల్లా కలెక్టర్, డియంఈలకు నివేదిక సమర్పిస్తామని తదుపరి ఆదేశాల మేరకు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డా. సాయి సుధీర్, డా. విజయ ఆనంద్ బాబు, హెచ్ఓడిలు సుధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన

- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. అవుకు వైసీపీ నాయకుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి బేతంచెర్ల పోలీస్ స్టేషన్ కు తరలించడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవుకు పట్టణంలో గురువారం జరిగిన చెన్నకేశవస్వామి తిరుణాల ఎలాంటి ఘర్షణ వాతావరణం,గొడవలు జరగనప్పటికి పోలీసులు అత్యుత్సాహంతో వైసిపి నాయకుడు చల్లా విగ్నేశ్వర రెడ్డిని అరెస్టు చేయడం దారుణమని రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని అన్నారు.తిరుణాలలో సిసి కెమెరాలు,డ్రోన్ కెమెరాలు ఉన్నాయని ఎక్కడ ఘర్షణలు జరగనప్పటికి పోలీసులు మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ఆదేశాలు పాటించి క్రిమినల్ కేసు 307 హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమని అన్నారు. బనగానపల్లె నియోజకవర్గం ప్రశాంతంగా ఉంటే మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ఫ్యాక్షన్ కు ఆజ్యం పోస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి పాలన కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందని సుమారు 100 మందికి పైగా వైసిపి నాయకులపై తప్పుడు కేసులు పెట్టారని విమర్శించారు. అవుకు వైసిపి నాయకుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డిపై పెట్టిన కేసును చట్టపరంగా పోరాడతామని అన్నారు.


## నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేయాలి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఉపాధి కూలీలు పనులు చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ రాణి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దదేవలాపురం గ్రామంలో ఉపాధి పనులను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పనుల్లో కొలతలకు అనుగుణంగా వాటికి విలువ కట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మస్టర్లను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. మేటీలు మస్టర్‌ను రాసే సమయంలో తప్పులు లేకుండా రాయాలని తెలిపారు. ఆమె వెంట ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరాములు, ఉపాధి కూలీలు, ఉన్నారు.



ఉపాధి కూలీలకు సూచనలు ఇస్తున్న టెక్నికల్ అసిస్టెంట్


## డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా నారాయణపురం ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామంలో ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ వల్ల ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి విపరీతమైన కండరాలు,కీళ్ళ నొప్పులుకళ్ళు నొప్పులు, కంటి కదలిక తగ్గటం , నొప్పిఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు ఏర్పడుతాయన్నారు.ఇంటిలోపల, ఇంటి ఆవరణలో ఎక్కడా మూతలేకుండా నీళ్ళను నిల్వ చేయకూడదన్నారు.దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ అసిస్టెంట్ గౌస్,హెల్త్ అసిస్టెంట్ మోహన నాయక్ ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హయాంలో విద్యకు పెద్దపీట

- 1.22కోట్లతో కేజీబీవి కళాశాల భవనానికి భూమి పూజ
- భవనాలను నాణ్యతగా నిర్మించాలి
- టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి


భూమి పూజ చేస్తున్న టీడీపీ ఇంచార్జీ

**మంత్రాలయం రూరల్,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హాయాంలో విద్యకు పెద్దపీట వేసిందని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో రూ. 1.22కోట్లతో కస్తూర్బా గాంధీ నూతన జూనియర్ కళాశాల భవనం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, బిజెపి ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జీ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా తరగతి గదులు లేక బాలికలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని త్వరలో తొలగిపోతాయన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కళాశాలలో మౌళిక వసతులు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ కూడ భవనాలను నాణ్యతగా నిర్మించాలని ఇంచార్జీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మోహినుద్దీన్, ప్రిన్సిపాల్ శాంతి, ఏఈ రంగరాజు, మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, గోపాల్‌రెడ్డి, మండల నాయకులు, చిలకలడోన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధిలో టి.జి వెంకటేష్ కీలకం


కేక్ కట్ చేస్తున్న ఆర్యవైశ్యులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ఆర్యవైశ్యుల అభివృద్ధిలో మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి వెంకటేష్‌లు ఎంతో కీలకమని విద్యా వైద్య వ్యాపార రంగాలలోనే కాకుండా రాజకీయ రంగాల్లో కూడా ఆర్యవైశ్యులు అభివృద్ధి చెందాలని ముందుకు రావాలని ఆకాంక్షించిన గొప్ప వ్యక్తి టి.జి వెంకటేష్ అని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అద్యక్షులు బనగానపల్లె నియోజకవర్గ ఆర్యవైశ్య ప్రముఖుడు టంగుటూరు శీనయ్య పేర్కొన్నారు. శుక్రవారంనాడు బనగానపల్లె పట్టణంలోని అమ్మవారిశాల నందు శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో టి.జి వెంకటేష్ జన్మదినం సందర్భంగా టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులందరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టి.జి వెంకటేష్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో జీవితాంతం కొనసాగాలని అమ్మవారిని కోరుకున్నారు. టి.జి వెంకటేష్ వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయ రంగాల్లో కూడా ఆర్యవైశ్యులు అభివృద్ధి చెందాలని పలు సందర్భాల్లో చెప్పడం జరిగిందని శీనయ్య గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల మహిళా జిల్లా అద్యక్షురాలు బండారు లలిత, ఆదవేని లక్ష్మి , భరతుడు, బండారు ప్రకాష్ , ఎస్.ఎస్.ఎం బింగిమళ్ల సుబ్రమణ్యం, నూకల విజయ్ కుమార్, న ల్లగట్ల వెంకటేశ్వర్లు, పి.ఎస్.ఎస్ నారాయణ, నూకల మధు, కాపీపొడి శివ, నూకల శీను, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# గిరిజనులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి



మాట్లాడుతున్న కైలాష్ నాయక్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** గిరిజనులకు కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు ఇవ్వాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కైలాష్ నాయక్ కోరారు. శుక్రవారం స్థానిక డ్రైవర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబల్ సమావేశంలో ఆయన మాట్లాడూతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా గిరిజనులకు ఒక్క రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి కూడా ఇవ్వలేదని వెంటనే పదవులు ఇవ్వాలని కోరారు. రాయలసీమ ప్రాంతంలో బంజార కులస్తులు అధిక సంఖ్యలో ఉండి ఎన్నికల్లో తమ విజయానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు నాయక్, నేణవత్ రామ్ నాయక్, కాలు నాయక్, బాలు నాయక్, రాజు నాయక్, వెంకటేష్ నాయక్, ఉద్యోగ సంఘం నాయకులు మద్దిలేటి, విద్యార్థి సంఘం నాయకులు క్రిష్ణరాథోడ్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహణ కోసం శనివారం కర్నూలుకు విచ్చేస్తున్న సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డిఎస్పీ బాబు ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. సిఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి కర్నూలుకు వస్తున్న వాహనాలను శనివారం ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపును దృష్టిలో ఉంచుకుని వాహనదారులు పోలీసులు తెలిపిన మార్గాలలోనే వెళ్లాలని సూచించారు. ఆత్మకూరు, నందికోట్కూరు నుండి వచ్చే వాహనాలు గార్గేయపురం ఎన్‌హెచ్ 350సి మీదుగా సఫా కాలేజ్ రింగురోడ్డు, గుత్తి పెట్రోల్ బంకు, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసి బస్టాండ్‌కు వెళ్లాలన్నారు. నగరంలో నుండి నంద్యాల, ఆత్మకూరు, నందికోట్కూరు, డోన్ వైపు వెళ్లే బస్సులు ఆర్టీసి బస్టాండ్ నుండి బళ్లారి చౌరస్తా, గుత్తి పెట్రోల్ బంకు, రింగురోడ్డు, సఫా కాలేజ్ మీదుగా ఎన్‌హెచ్ 40, ఎన్‌హెచ్ 350సి హైవేల మీదుగా వెళ్లాలన్నారు. డోన్, అనంతపురం వైపు నుండి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు, చెన్నమ్మ సర్కిల్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసి బస్టాండ్‌కు చేరుకోవాలన్నారు. ట్రాఫిక్ మళ్లింపును దృష్టిలో పెట్టుకుని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## విద్యార్థినీలకు సత్కారం


విద్యార్థినీలను సత్కరిస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ 75వ జన్మదినం సందర్భంగా శుక్రవారం సి క్యాంపులోని టీజీవి కళాక్షేత్రంలో నృత్య పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీలను ఘనంగా సత్కరించారు. టీజీ వెంకటేష్ జన్మదినం సందర్భంగా టీజీవి కళాక్షేత్రం కమిటీ సభ్యులు కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థినీలకు నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు టీజీ వెంకటేష్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పత్తి ఓబులయ్య, బివి రెడ్డి, కళాకారులు, విద్యార్థినీలు దివ్య, హితైష, మాధురి,సుమాంజలి కేధారి,నిత్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై అనేక ఫిర్యాదలు వస్తున్నాయని ఇక ఫిర్యాదులొస్తే ఉపేక్షించేది లేదని జిల్లా విద్యా శాఖ అధికారి యస్ శామ్యూల్ పాల్ హెచ్చరించారు. ప్రధానంగా విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల నుండి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను అడ్మిషన్ల కొరకు క్యాంపెయినింగ్ చేయించడం వంటి ఫిర్యాదులు అందుతున్నాయని ఈ విషయమై ఇకమీదట ఏ ఫిర్యాదు అందినా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులు నేరుగా ఫిర్యాదు చేస్తే వారి ఉద్యోగ భద్రత ఉండదనే ఉద్దేశ్యంతో ఆయా సంఘాలతో కార్యాలయానికి ఫిర్యాదులు పంపుతున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు మండల విద్యాధికారులు, డివిజనల్ ఉప విద్యాధికారులు సందర్శన లేదా తనిఖీలకు వచ్చినప్పుడు అడిగిన సమాచారాన్ని వెంటనే అందించాలన్నారు. సదరు విషయాలపై అన్ని యాజమాన్యాలు దృష్టి సారించి ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. నిర్లక్ష్యం వహించిన పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు.

## సీబిఎస్ఈ ఫలితాల్లో విద్యార్థికి సత్తా

### - విద్యార్థినికి ఎమ్మెల్యే సన్మానం


విద్యార్థినీకి ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఎమ్మెల్యే

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** సీబిఎస్ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన పత్తికొండకుచెందిన లాస్యరెడ్డిని శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు ఘనంగా సన్మానించి ల్యాప్ టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇటీవల వెలువడిన సీబీఎస్ఈ ఫలితాల్లో పత్తికొండకు చెందిన లాస్యరెడ్డి ఆల్ ఇండియా మూడవ ర్యాంకు, రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. లాస్యరెడ్డి భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదివి పత్తికొండ నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ తల్లిదండ్రులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబ శివారెడ్డి, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి రామా నాయుడు, హరినాథ్ గౌడ్, మండల కన్వీనర్ కడవల సుధాకర్, నాయకులు తిరుపాల్ నాయుడు, చెన్నమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రాంతంపై దృష్టి పెట్టండి

### - కాంగ్రెస్ నగర అధ్యక్షులు జిలాని


మాట్లాడుతున్న జిలాని బాషా

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమపై ప్రాంతంపై దృష్టి పెట్టాలనికాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు జిలాని బాషా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్‌సిక్స్‌తో పాటు 26హామీలు ఇచ్చారని ఇంతవరకు ఒక్కటి కూడా నెరవేరలేదని ఎద్దేవ చేశారు. రాయలసీమలోని హంద్రీనీవా, గుండ్రేవుల, వేదావతి ప్రాజెక్టులను ఇంతవరకు శంకుస్థాపన చేసిన పూర్తి కావడం లేదని వాటిని వెంటనే పూర్తి చేసి రైతులకు సాగు, తాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. రాయలసీమ డిక్లరేషన్‌పై దృష్టి సారించాలన్నరు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతరత్నం, లాజరస్, ప్రతాప్, షబ్బీర్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించండి



వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా అన్ని శాఖల వార్షిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి 2025-26 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సిపిఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో నిర్ధేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించాలని అన్ని శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా వ్యవసాయానికి సంబంధించి 50ఎకరాల్లో సాగవుతున్న ప్రకృతి వ్యవసాయానికి అదనంగా మరో 25 ఎకరాలకు పెంచే ప్రణాళికలు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు విద్యుత్ శాఖకు సంబంధించి పిఎం సూర్యఘర్ ద్వారా కనెక్షన్లు అందజేసి లబ్ధిదారులను పెంచేలా చర్యలు తీసుకోవాలని పిఎం కుసుమ్‌కు సంబంధించి 500 ఎకరాల భూసేకరణ పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఏపి టూరిజం స్టార్ హోటల్ కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని వాటి నిర్మాణానికి సాధ్యసాధ్యాలపై పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# విజయవంతంగా ముగిసిన మెగా జాబ్ మేళా




ఉద్యోగాలకు ఎంపికైన యువతతో కంపెనీల ప్రతినిధులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో జాన్సన్ గ్రూప్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. దిశా డాన్ బోస్కో సహకారంతో నిర్వహించిన జాబ్ మేళాను జాన్సన్ గ్రూప్ ప్రతినిధి ఫాదర్ జాన్ దేవదాస్ పర్యవేక్షణలో నిర్వహించగా సుమారు 1500 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఈఎస్సీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్, ఫాదర్ జార్జ్, ఫాదర్ రాజీవ్, దిశా డాన్ బోస్కో రాయలసీమ ప్రతినిదులు హాజరయ్యారు. జాబ్ మేళాలో 24 కంపెనీలకు చెందిన ప్రతినిదులు పాల్గొనగా ఇందులో ప్రతిభ కనబర్చిన నిరుద్యోగ యువతీ, యవకులను ఎంపిక చేసి వారికి నియామక ప్రతాలను అందజేశారు. జాబ్ మేళాలో బ్యాంకింగ్ రంగం, ఫార్మా కంపెనీ, అగ్రిటెక్ విభాగాలలో కార్పోరేట్ కంపెనీలకు చెందిన ప్రతినిదులు పాల్గొని నిరుద్యోగ యువతీ, యువకులను ఎంపిక చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** అనంతపురంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కు మార్తె వివాహ వేడుకకు రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహచర మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్, సవితతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## పుట్టగొడుగుల పెంపకం పై విద్యార్థులకు అవగాహన



కరపత్రాలను విడుదల చేస్తున్న అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపకంలో వివిధ అంశాలపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఐకార్ ఎస్సీ, ఎస్పీ పథకం కింద ఎస్సీ మహిళలకు పోషకాహార మరియు ఆర్థిక సాధికారత అనే పథకంలో భాగంగా ఈ శిక్షణ తరగతులను నిర్వహించారు. పుట్టగొడుగుల పెంపకంలో చేపట్టాల్సిన ముఖ్యమైన అంశాలపై క్షేత్ర స్థాయిలో వివరించారు. ముత్యపు చిప్ప పుట్టగొడుగులు పెంపకం, నిర్వహణ మరియు యాజమాన్యంపై కరపత్రాలను విడుదల చేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డా.వి.జయలక్ష్మి, ఓఎస్ఏ డా.ఎల్.విజయభాస్కర్‌ను ఈ విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.జి.ఫరిద, డా.గురివి రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు కౌలు కార్డు పొందాలి - ఏడిఏ సుధాకర్




సమావేశంలో మాట్లాడుతున్న ఏడిఏ

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డు పొందాలని కోయిలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్ కౌలు రైతులకు సూచించారు శుక్రవారం మండల పరిధిలోని చాకరాజువేముల గ్రామం నందు ఏ డి ఏ సుధాకర్ అధ్యక్షతన కౌలు రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భూమిలేని రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు పొందాలని ఈ గుర్తింపు కార్డు ద్వారా ఎప్పుడైనా ప్రకృతి వై పరిత్యం వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందవచ్చు అని మరియు మద్దతు ధరకు పంటలను విక్రయించవచ్చు అని మరియు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌలు రైతులు పంట సహాయం పొందవచ్చు కావున కౌలు రైతులు తప్పనిసరిగా కౌలుకార్డు ను సంబంధిత వి ఆర్ ఓ, ద్వారా పొందగలరు అని అయన సూచించారు ఈ కార్యక్రమం లో ఏ డి ఏ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి వి ప్రమీల, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## కురువలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న గుడిసె శివన్న

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కురువలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగ స్వామిలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 35లక్షల ఓటర్లు ఉన్నప్పటికీ కురువ కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత లేదన్నారు. గొర్రెల కాపరులు గొర్రెలు మేపుకునేందుకు నేటికీ కట్టుబాట్లు ఉన్నాయన్నారు. వాటిని భరించలేకపోతున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. కురువ విద్యార్థులకు ప్రత్యేక హాస్టళ్లు ఏర్పాటు చేయాలని, గొర్రెల కాపర్లకు ప్రమాద భీమా రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# టీజీ క్రీడా సేవలు మరుపురానివి

### - క్రీడా సంఘాల కితాబు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్రీడా దాత మాజీ ఎంపి టీజీ వెంకటేష్ క్రీడారంగానికి చేసిన సేవలు మరుపురానివని జిల్లా క్రీడా సంఘం ప్రతినిధులు కొనియాడారు. శుక్రవారం టీజీ వెంకటేష్‌ను తన నివాసంలో కలిసి క్రీడా సంఘ నేతలు పూల మొక్కను అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అథ్లెటిక్స్, రగ్బీ, హ్యాండ్‌బాల్, వెయిట్ లిఫ్టింగ్, హాకీ, రైఫిల్ షూటింగ్, పవర్ లిఫ్టింగ్, శిలంబం, ఫుట్‌బాల్, మాస్టర్ అథ్లెటిక్స్, సాఫ్ట్ టెన్నిస్, జిమ్నాస్టిక్స్, టెన్నిస్, సైకిల్ పోలో, కరాటే, తైక్వాండో, సాఫ్ట్ బాల్, స్వే మార్షల్ ఆర్ట్స్, బాక్సింగ్ తదితర క్రీడాంశాలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొని కరచాలనంతో శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, సురేంద్ర, హర్షవర్ధన్, సుధీర్, సీనియర్ క్రీడాకారులతో పాటు జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వం కార్డుల పంపిణీ




**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు చేసిన వాలెంటర్ లకు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఐడి కార్డులు, కిట్లను అందజేసిన ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మల్లయ్య. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ప్రమాద రూపంలో గాయపడిన 50 వేల రూపాయల బీమా, ప్రమాదంలో మరణించిన 5 లక్షల రూపాయల బీమాను పవన్ కళ్యాణ్ గారు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. 2025 సంవత్సరంగాను జూన్ నెలలో సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కనుక అభిమానులు, జనసేన కార్యకర్తలు జనసేన పార్టీ సభ్యుడిగా చేరి జనసేన పార్టీ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా తెలియజేశారు. ఆళ్ళగడ్డ నియోజవర్గం లో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకొని మరణించిన 5 మంది జనసేన కార్యకర్తల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు చొప్పున భీమాను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని తెలియజేశారు. 2024 సంవత్సరం గాను సభ్యత్వాలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన వాలంటరీలకు, సభ్యత్వం తీసుకున్న క్రియాశీల సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడ్వకేట్ చెన్నమ్మ, రాచంశెట్టి వెంకట సుబ్బయ్య, దేవా ఆంజనేయులు, భూమా మహేష్ రెడ్డి, బ్రహ్మేంద్ర కుమార్, కోటి , రాజారాం , రమణచారి, చైతన్య, కేశవ, గురుగు సుబ్బయ్య, ఫరూక్ భాష, బండి సుబ్బయ్య, ఆకుల సురేంద్ర, ప్రతాప్, రామయ్య, మైలారు శ్రీను, మహ్మద్ రఫీ, దవనం నరసింహ, లోకేష్ గౌడ్, సుధాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాతా,శిశు సంరక్షణకు కృషి



**చాగలమర్రి మేజర్ న్యూస్ :** మాతా,శిశు సంరక్షణకు కృషి చేయాలని జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య,ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీడీ సీడీ సర్వే 89శాతం మాత్రమే పూర్తయ్యిందని మిగతా 11 శాతం నెల చివరిలోపు పూర్తి చేయాలన్నారు. సుగర్,బిపి,క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. డెంగ్యూ,మలేరియా తదితర సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. అనంతరం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమంలో వైద్యురాలు అంజలి, సిహెచ్ఓ రమణమ్మ,సూపర్‌వైజర్ రామలింగారెడ్డి,ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులకు గొంతువాపు రాకుండా టీకాలు



సింగవరంలో గేదెలకు టీకాలు వేస్తున్న లైవ్ స్టాక్ అసిస్టెంట్ మహబూబ్ బాషా

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** పాడిపశువులకు గొంతు వాపు వ్యాధి రాకుండా పశుసంవర్ధక శాఖ అధికారులు శుక్రవారం పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాడి రైతులకు పశువుల జీవనాధారం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పాడిని అభివృద్ధి చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ అనూష తెలిపారు. వర్షాకాలం ప్రారంభ దశలో గేదెలకు గొంతువాపు సోకే అవకాశం ఎక్కువ ఉందని ప్రారంభ దశలోనే గుర్తించి టీకాల వేయించుకోవడం ద్వారా వ్యాధిని వ్యాపించకుండా అరికట్టవచ్చని తెలిపారు. శుక్రవారం మండలంలోని సింగవరం గ్రామంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ మహబూబ్ బాషా లేగదూడలకు గొంతు వాపు వ్యాధి రాకుండా టీకాలను వేసారు. మురికి నీళ్లు తాగడం వల్ల గొంతు బాబు వచ్చి శ్వాస కోసం వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని కోరారు.

# తంగడంచ భూములను అన్యాక్రాంతం చేస్తే ఊరుకునేది లేదు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండలంలోని తంగడంచ రాష్ట్ర విత్తనోత్పత్తి క్షేత్రం పరిధిలో ఉన్న 1600 ఎకరాల ప్రభుత్వ భూములు అభివృద్ధి చేయాలని అభివృద్ధి చేయకుండా విభజిస్తూ అన్యాక్రాంతం చేయాలని చూస్తూ సిపిఐ చూస్తూ ఊరుకోదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, జిల్లా నాయకులు వి.రఘురామ్మూర్తి,ఎం.రమేష్ బాబులు ప్రభుత్వానికి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చేయడం చేతకాకపోతే ఆ భూములను పేదలకు పంచాలని లేకపోతే మెగా సీడ్ పార్క్ అభివృద్ధి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ భూముల్లో కేటాయింపుకు ఉద్యమిస్తామని అన్నారు. దేశంలో అత్యంత నాణ్యమైన వంగడాలు ఉత్పత్తి చేసే నల్లరేగడి భూములను అభివృద్ధి పేరుతో విచ్ఛిన్నం చేయరాదని అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, నంద్యాల ఎంపీలు ఇద్దరు ఈ భూముల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో పాటుగా



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వ్యవసాయ అభివృద్ధి విత్తనాలు తయారు చేసే వాటికి భూములు ఉపయోగించాలని అన్నారు. గత 10 సంవత్సరాల నుంచి ఈ భూములను పట్టించుకోకపోవడం వల్ల ఈ భూములు అడివిని తలపిస్తున్నాయని అన్నారు. మెట్ట ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన సోలార్‌ను నల్లరేగడి భూముల్లో ఎలా ఏర్పాటు చేస్తారని అన్నారు. తక్షణే ఈ నిర్ణయాన్ని ఆర్డిఓ మార్చుకోవాలని తెలిపారు. 1600 ఎకరాల ప్రభుత్వ భూములను నమ్ముకుని 12 గ్రామాల ప్రజలు, యువత ఆధారపడి ఉన్నారని అన్నారు. అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేస్తే మండలంలోని భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణికి శ్రీకారం చుడతామని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న పరిస్థితుల్లో మూడుసార్లు శంకుస్థాపనలు చేశారని 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇచ్చి పరిశ్రమ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. అయితే ఆ హామీ గత 5 సంవత్సరాల పాలనలో అమలు కాలేదని అన్నారు. తక్షణ మే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ భూములపై దృష్టి పెట్టి అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు. రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో ఈ భూముల పరిరక్షణకు, అభివృద్ధికి పెద్ద ఎత్తున ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నందికొట్కూరు పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, కొత్తపల్లి మండల కార్యదర్శి వెంకటశివుడు, జూపాడుబంగ్లా మండల నాయకులు శ్రీను, శ్రీరాములు, తంగడంచ శాఖ కార్యదర్శి దివాకర్, వలి, ఏఐఎస్ఎఫ్ తాలూకా నాయకులు దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## శోరి వికాసం బాలికలకు అవగాహన శిబిరం



**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని అంగన్వాడీ,3,వ సెంటర్ నందు అంగన్వాడీ టీచర్స్, వెంకటసుబ్బమ్మ, లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రక్తహీనత,, పరిశుభ్రత, బాల్యవివాహల దుష్పరిణామాలపై బాలికలకు అవగాహనా నిర్వహించడం జరిగింది అనంతరం బాలికలతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్, వెంకటసుబ్బమ్మ, లక్ష్మీదేవి బాలికలు పాల్గొన్నారు


## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొండి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో శుక్రవారంనాడు జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. (శ్రీ.సి చెక్కు క్లీన్ కవర్)లను కచ్చితంగా పాటించాలని ఇంటి చుట్టుప్రక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వాలు ఉన్నాయేమో పరిశీలించాలని అటువంటి నిల్వాలను శుభ్రం చేయడం, తొలగించడం నీరు నిల్వ ఉండే తొట్లు, డ్రమ్ములు వంటి వాటిపైన మూతలు ఉంచాలని గ్రామ ప్రజలకు తెలిపారు. అలాగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. జాతీయ డెంగ్యూ దినోత్సవ ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రత్నాచారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎద్దు పంద్యాలు – పల్లెల సంస్కృతికి చిహ్నాలు



బహుమతులు అందజేస్తున్న దృశ్యం



వృషభరాజముల పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**అవుకుమేజర్,న్యూస్ః** పండుగల సందర్భాల్లో తిరుణాలలో ఏర్పాటు చేసే వృషభరాజముల బండలాగుడు పోటీలు పల్లెల సాంస్కృతిక ప్రదర్శనకు సింహాలు అని అవుకు మండల టీడీపీ అద్యక్షుడు ఐ.వి ఉగ్రసేనా రెడ్డి అన్నారు. శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అవుకు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఆయన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఇందులో 7 జతల వృషభరాజములు పాల్గొన్నాయి. వాటిలో నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన ధర్మవరం సుబ్బారెడ్డికి చెందిన వృషభరాజములు ఎక్కువ దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. మిగతావన్నీ వరుసగా 2,3,4,5,6,7 స్థానాల్లో నిలిచాయి. వీటికి నిర్వాహకులు ప్రకటించిన విధంనగా ప్రథమ బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 80వేలు, మూడవ బహుమతి 60వేలు ఈ విధంగా వరుసగా బహుమతులను అందజేశారు. ఈ బహుమతులను రాష్ట్ర మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సహకారంతో ఈ బహుమ తులను చెల్లించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకట రమణా నాయక్, గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ అరున్ నాయక్, తిక్కన్న, మద్దిలేటి గౌడ్, దంతెల రమణ, ఆకుల నాగిరెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మార్కులు తక్కువ రావడంతో విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామళ్లకోట గ్రామా నికి చెందిన సయ్యద్ కరిష్మాబీ(15) శుక్రవారం తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి సయ్యద్ఇదుర్బాష ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్ఐ. అశోక్ తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. సయ్యద్ ఇదుర్బాష, షాహెనాబీల కుముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. రెండవ కుమార్తె కరిష్మాబీ ఇటీవల పదవ తరగతి పూర్తి చేసుకుంది. ఏప్రిల్ 23 నాటిఫలితాలలో 361మార్కులు వచ్చాయి. తనకు తక్కువ మార్కులువచ్చాయన్న మనస్తాపం చెందుతూ రోజు దిగాలుగా ఉండేదని తండ్రి గ్రామంలో డిష్ పని చేసుకునే రైతు కావడంతో పెద్ద కుమార్తెతో కలిసి సమీప మసీదులో పరిశుభ్రత పనులకు వెళ్లాడు. తల్లి, కుమారుడు పొలం పనులకు వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉన్న కరిష్మాబీ ఇంటి పైకప్పు కొక్కేనికి తాడుతో ఉరేసుకుందనీ విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు హుటాహుటిన ఇంటికి చేరుకుని వేలాడుతున్న కరిష్మాబీను క్రిందకు దించి వెల్దుర్తి సీహెచ్సీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోండి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** లబ్దిదారులకు మంజూరైన గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఈఈ వెంకటదాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం ఓర్వకల్లుతో పాటు ఉప్పలపాడు గ్రామంలో హౌసింగ్ లేఔట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడుతూ గృహాలను వెంటనే నిర్మించుకోవాలని బిసి, ఎస్‌సిలకు రూ.50వేలు, ఎస్‌టిలకు రూ.75వేలు ప్రభుత్వం అదనంగా మంజూరు చేయడం జరుగుతుందని, విడతల వారిగా అదనంగా ఇస్తున్న నగదును వారి ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతిఒక్కరు గమనించి జూన్ రెండవ వారంలోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రామయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన క్రియాశీ లక సభ్యత్వ కిట్లను పార్టీ ప్రెసిడెంట్, సెక్రటరీ సమక్ష్యంలో సమన్వయకర్త పిడతల సుధాకర్, సుధామోహన్ రెడ్డి, రాష్ట రామ్‌చ రణ్ యూత్ అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సభ్యత్వం తీసుకున్న వారు గాయపడినా, మృతి చెందినా పార్టీ తరపున ఇన్యూరెన్స్ అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్ష్యంలో మృతి చెందిన కార్యకర్తకు రూ.5 లక్షల చెక్కు అందజేయడం జరిగిందన్నారు. గాయపడిన వారికి రూ.50 వేలు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, నగేష్, వెంకటసుబ్బయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



మృతిచెందిన గుడ్డెయ్యగారి ఆదెప్ప

**కోసిగి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడదొడ్డి గ్రామానికి చెందిన గుడ్డెయ్యగారి ఆదెప్ప అనే వృద్దుడు శుక్రవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. గడ్డెయ్యగారి ఆదెప్ప గత కొన్ని రోజుల నుండి మతస్థిమితం సరిగాలేక తిరుగుతుండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరేసుకొని చనిపో యినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఈదురుగాలు, మెరుపులతో కూడిన భారీ వర్షం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో శుక్రవారం రాత్రి 7.35 గంటల నుంచి 9 గంటల వరకు ఏకధాటిగా ఈదురు గాలులు. భారీ పెద్ద పెద్ద శబ్దాలతో కూడిన భారీ ఉరుములు మెరుపుల తో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో అనేక గ్రామాల్లో భారీ వర్షాలకు వర్షపు నీరు. మురుగు కాలువలోకి చేరి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు చేరాయి. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అలాగే గ్రామంలో పలుచోట్ల వృక్షలు నేలకొరిగాయి.

## 17న కొలిమిగుండ్లలో స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణాంధ్ర కార్యక్రమం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేడు శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఉదయం 8గంటల నుండి నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ జి.వి ప్రసాద్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మరియు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరవుతారని ఎంపిడిఓ జి.వి ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## కోసిగిలో విద్యుత్ అంతరాయం



సమావేశంలో మాట్లాడుతున్న కరెంట్ ఏఈ

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ వీరేష్ విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 9:30నుండి 12గంటల వరకు విద్యుత్ కోసిగిలో 2:30గంటలపాటు 132కె.వి. సబ్‌స్టేషన్ మాధవరంలో బస్సెల్సి తీసుకొని పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దీనితో రైతులుకు ఆ సమయంలో త్రీఫేస్ కరెంటు కూడా అంతరాయం ఉంటుందన్నారు. కావున ప్రజలు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరికో ప్రాణదానం

## – మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్




**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎంతోమంది ప్రాణాపాయం నుంచి కోలుకున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శుక్రవారం టీజీ వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రూపు రాజకీయాల వల్ల అభివృద్ధి బాగా కుంటుపడిందన్నారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినప్పటికీ కొంతమంది రాజకీయ నాయకులు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవడం వల్ల పనులు సక్రమంగా జరిగేవి కావన్నారు. ఎంతోమంది రోగులకు ఉపయోగపడే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కొరకు స్థల సేకరణకు ఎంతగానో అడ్డుకున్నారని, నేడు అదే బ్లడ్ బ్యాంక్ వల్ల సంవత్సరానికి 10వేల యూనిట్లు ఇవ్వగలుగుతున్నామని అన్నారు. దీని ద్వారా ఎంతోమంది రోగులకు ప్రాణాపాయం తప్పుతుందన్నారు. అలాగే పంచలింగాల వద్ద రైల్వే ప్రాజెక్టును అప్పటి కేంద్ర రైల్వే సహాయ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి సహకారంతో తీసుకురావడం జరిగిందని దానిని కూడా అడ్డుకునేందుకు ప్రయత్నించారన్నారు. అది ఇప్పుడు త్వరలోనే ప్రారంభం కానుందని టీజీ తెలిపారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ పెట్టిన తర్వాత ప్రతిఒక్కరిలో రక్తదానంపై మంచి అవగాహన కలిగిందన్నారు. అప్పటికంటే ముందే కర్నూలు బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత కర్నూలు రెడ్ క్రాస్ సొసైటీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, కెజీ గోవింద్‌రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, శ్రీనివాస్, ఎస్‌కె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

## – పోలీసులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కర్నూలు నగరంలో పర్యటించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శనివారం నగరంలోని చెక్‌పోస్టు సమీపంలో ఉన్న మెగా సిరి ఫంక్షన్ హాల్‌లో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో సిఎం పర్యటించే రూట్, రూఫ్, టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండ భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. బందోబస్తు విధులకు అడిషనల్ ఎస్పీలు నలుగురు, 11మంది డిఎస్పీలు, 53 మంది సిఐలు, 101మంది ఎస్ఐలు, 383మంది ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 680మంది కానిస్టేబుళ్లు, 51మంది మహిళా పోలీసులు, 416మంది


హాజరైన అధికారులు

హోంగార్డులు, 5సెక్షన్ల ఏఆర్ సిబ్బంది, 6స్పెషల్ పార్టీ బృందాలను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, కర్నూలు రేంజ్ పరిధిలోని అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీట్ ది హీట్ స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 17వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగ ంగా ఈ మాసం బీట్ ది హీట్ వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్ నుంచి కార్యక్రమ పటిష్ట అమలుపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈకార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి మాసం నుంచి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు,, థీమ్‌లో పేర్కొన్న అంశాలను ప్రతి కార్యాలయంలో గోడకు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జనవరి మాసంలో నూతన సంవత్సర క్లీన్ స్టార్ట్, ఫిబ్రవరి మాసంలో సోర్స్ రీసోర్స్, మార్చి మాసంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పునర్వినియోగం వస్తువులను ప్రోత్సహించడం, ఏప్రిల్ మాసంలో ఈ చెక్ ద్వారా పరిశుభ్రత చర్యలు చేపట్టామన్నారు. ఈ మే మాసంలో బీట్ ది


టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

హీట్ వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై కార్యక్రమంలో అందరూ భాగస్వాములై ప్రభుత్వం జారీ చేసిన ప్రతిజ్ఞను ప్రజందరి చేత చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేడి ప్రభావాలను తగ్గించడానికి ట్రాఫిక్ కూడళ్లు, మార్కెట్‌లు, బస్ స్టాప్‌లు, మతపరమైన ప్రదేశాలు, ఇతర పబ్లిక్ కాంగ్రిగేషన్ పాయింట్‌ల వద్ద షేడెడ్ నెట్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసువాలని కలెక్టర్ ఆదేశించారు. భవనం వేడిని తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి రూఫ్‌టాప్ గార్డెనింగ్, ప్లాంటేషన్ కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. ఇండోర్ ఉష్ణోగ్రతలను తగ్గించడానికి ప్రభుత్వ కార్యాలయాలు, గృహాల పైకప్పులపై సోలార్ రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్‌లు వేసుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. నీటి సంరక్షణ కోసం పాఠశాలలు, కార్యాలయాలు, ప్రభుత్వ భవనాలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల వెంబడి, పాఠశాల ప్రాంగణాలు, ఉద్యానవనాలు, బహిరంగ ప్రదేశాల్లో చెట్ల పెంపకం డ్రైవ్‌లను నిర్వహించాలన్నారు. సీనియర్ సిటిజన్లు, పిల్లలు, బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించి హీట్ స్ట్రోక్‌ల నివారణ, ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించాలన్నారు. వేడిని తగ్గించడం, పారిశుధ్యం, ప్రజా సంక్షేమంలో నిమగ్నమై ఉన్న ఫ్రంట్‌లైన్ కార్మికులు, వాలంటీర్లు, ఎన్‌జిఓలు అందించిన సహకారాలను గుర్తించి బహుమతులను అందజేయాలన్నారు. కమ్యూనిటీ, గృహ స్థాయిలలో స్వయంగా చేసే పద్ధతులతో సహ నీటి సంరక్షణ అవగాహన ప్రచారాలను ఏర్పాటు చేయాలన్నారు. కేబుల్ నెట్‌వర్క్‌లు, ఆటోలు, వాట్సాప్‌లు ద్వారా హీట్‌వేవ్ అవేర్‌నెస్ పోస్టర్లను, ఆడియో సందేశాలను ప్రచారం చేయాలన్నారు.

# శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి నందవరం వాస్తవ్యులు దాసరి చిన్న చెన్నయ్య వారి ధర్మపత్ని దాసరి కేశాలమ్మ వారి కుటుంబ సభ్యులు రూ.25,116రూపాయలను డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు.



ఆలయ అర్చకులు దాతలను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయంలో శుక్రవారం సాయంత్రంనాడు అమ్మవారి పల్లకి సేవను వైభవంగా నిర్వహించడం జరిగింది.

# సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి టీజీ భరత్


ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నేడు కర్నూలులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో గురువారం ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పరిశీలించారు. సి క్యాంపు రైతు బజార్‌లో మినిట్ టు మినిట్ సిఎం చంద్రబాబు కార్యక్రమానికి అనుగుణంగా ఏర్పాట్లు ఎలా చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్‌లో ఇంకా పెండింగ్‌లో ఉన్న పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రైతు బజార్ విస్తరణకు సంబంధించి ముఖ్యమంత్రితో చర్చిస్తానని మంత్రి తెలిపారు.

# పహాల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం ఆపరేషన్ సింధూర : గిత్త

## – తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

## – పగిడ్యాలలో భారీ జాతీయ జెండా ప్రదర్శన



**పగిడ్యాల మేజర్ న్యూస్ :** పహాల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునే క్రమంలో భారత సైన్యం ఆపరేషన్ సింధూర ద్వారా బుద్ధి చెప్పిందని భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పగి డ్యాల గ్రామంలోని బస్ స్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన సైనిక దళాలకు సంఘీభావంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ కార్యక్రమం కూటమి ప్రభుత్వ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు భారత ప్రధాన మోడీ సరైన గుణపాఠం చెప్పారన్నారు. పాకిస్తాన్ మూకలను ప్రారదోలే సత్తా మోడీకే ఉందన్నారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర ర్యాలీ చేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారని తెలిపారు. టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, బిజెపి నాయకుడు చాలా దామోదర్ రెడ్డి, ఎంపీ డీవో సుమిత్రమ్మ, పుల్యాల వాసు రెడ్డి ,దామోదర్ రెడ్డి, లోకానంద రెడ్డి టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# మంత్రి బి.సి నివాసానికి విచ్చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు , మంత్రి ఫరుక్



**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి నివాసానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాష్ట్ర మైనార్టీన్యాయశాఖా మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్‌లు మంత్రి బి.సి నివాసానికి రావడంతో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దంపతులు వారికి ఘనస్వాగతం పలికారు. బనగానపల్లె నియోజకవర్గంలోని స్థానిక నాయకులు, కార్యకర్తలతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్‌లు కలవగా వారికి స్థానిక నాయకులు పుష్పగుచ్ఛాలను అందజేసి శాల్వాతో సత్కరించారు.